## రైతు భోరోసా కేంద్రాలను వినియోగించుకోండి

- పియం కిసాన్ , ఈకేవైసీ తప్పని సరి
- సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించండి
- వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్ లక్ష్మణ్‌నాయక్


రైతులకు సలహాలు ఇస్తున్న ఎల్. లక్ష్మణ్‌నాయక్

రాయదుర్గ, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త : మండల పరిధిలోని పల్లెపల్లి గ్రామం నందు శుక్రవారం గ్రామీణ వ్యవసాయ సలహా మండలి సమావేశం తోపాటు పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మానాయక్ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను రైతు భరోసా కేంద్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచామన్నారు. జీవన రేఖకు సంబంధించి గ్రామాలలో ఏ రైతు కూడా అధైర్య పడకుండా వారి అవసరాల నిమిత్తం రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ధైర్యంగా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఏదైనా రైతు ఇబ్బందిలో ఉండి మానసిక ఒత్తిళ్లకు గురై ఉంటే అటువంటి రైతులకు వ్యవసాయ సలహా మండలి సభ్యులు సహాయ సహకారాలు అందించి వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. కౌవులు కార్డుల గురించి రైతులకు వివరించారు. భూ యాజమానులకునచ్చచెప్పి రైతులకు కౌలు కార్డులు ఇప్పించేందుకు ఒప్పించడం జరిగింది. గ్రామాలలోని ఎవరైనా రైతులు పిఎం కిసాన్ ఈకేవైసి చేయించుకోని రైతులు రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. రబీ సీజన్లో పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతులు ఈ పంట నమోదు చేయించుకుని ఈకేవైసీ పూర్తి చేయాలని కోరారు. రైతు భరోసా కేంద్రాలను తరుచూ సందర్శిస్తూ రైతులకు కావాల్సిన సమాచారాలను పొందాలన్నారు. పొలంబడి క్షేత్రాన్ని సందర్శించి పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులను సాధించాలంటే ఏ విధమైన సమగ్ర వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించాలో క్షుణ్ణంగా వివరించారు. రైతులు ఏఏ దశలో చర్యలు చేపట్టాలో వివరించారు. రైతులకు మిత్ర పురుగుల యొక్క ఆవశ్యకతను తెలుపుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పల్లేపల్లి సర్పంచ్ గ్రామ రైతులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ధ్వజారోహణ కార్యక్రమం


ధ్వజారోహణ నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండలంలోని మల్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయయ కమిటి గౌరవ అధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామీజి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంస్వామి వేద పండితులు హరిప్రసాద్, భరద్వాజల ఆధ్వర్యంలో శ్రీ క్షేత్ర మూలవిరాట్ పరిహార దేవతా సహిత ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం, శ్రీ భాగవతా వాసుదేవ పుణ్యాహము రక్షా బంధన అంకురార్పణ, కలవ స్థాపన ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగానే భేరితాడవ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. తాటి కొండ కుమారస్వామి వారి సంతతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయం కాలం నిత్యారాధన అగ్ని ప్రతిష్ట విశ్వక్సేన్ వాస్తు హోమములు పరివార హోమములు నిత్య బలిహారణ సేవా రాధన నిర్వహించారు. అనంతరం శ్రీ వారే నిశ్చయితాంబ స్వీకారం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తాదులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్‌టి తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కోశాధికారులు జిఎం నరసింహులు, వైఎస్ఆర్ సత్యనారాయణ కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, అకౌంటెంట్ వెంకటేసులు కమిటి సభ్యులు గురునాథ్‌రెడ్డి, రామిరెడ్డి, కమలాక్షుడు మెచ్చిరి వెంకటరెడ్డి పాలయ తదితరులు పాల్గొన్నారు.


## దారి సమస్యను పరిష్కరించండి

- డిఎల్‌పిఓను వేడుకున్న ఈదులబల్లాపురం గ్రామస్తులు


డిఎల్‌పిఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ ప్రజలు

పెనుకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : జిల్లా అధికారుల చుట్టూ మండల రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగిన ఆక్రమణకు గురైన దారి సమస్యను పరిష్కరించడం లేదంటూ సోమందేపల్లి మండలం ఈదులబల్లాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని డివిజనల్ పంచాయితీ అధికారి బాలాజీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలు భూములను ఆక్రమిస్తే తక్షణం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలు సౌకర్యం కోసం వాహనాల రాకపోకల కోసం ఉన్న దారిని ఆక్రమించుకుని కంచ వేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ వారు ప్రశ్నించారు. సర్వే నెంబర్ 239-1లో ఈదుల బల్లాపురం నుంచి గుడ్డంపల్లికి వెళ్లే దారి ఈ దారిని నారాయణస్వామి రైతు ఆక్రమించుకుని చుట్టూ ఇనుపకంచ వేశారన్నారు. ఈ విషయంపై మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేసి కార్యాలయం ముందు ధర్నా చేపట్టినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే మాకు సంబంధం లేదు. పంచాయితీ అధికారులను అడగండి అంటూ దాటవేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలు సైతం ఫిర్యాదు చేశామని కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. జిల్లా అధికారుల నుంచి పంచాయితీ స్థాయి అధికారుల వరకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి ఫలితం లేదని వారు వాపోయారు. అధికారులు చర్యలు తీసుకుని రోడ్డు ఆక్రమణ తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని వారు తెలిపారు.

## విడపనకల్లు ఎంపిపిగా కరణం పుష్పావతి ఏకగ్రీవ ఎన్నిక


బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

విపడనకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : విడపనకల్లు ఎంపిపిగా కరణం పుష్పావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మూడు నెలల క్రితం అప్పటి ఎంపిపి నాగలక్ష్మి వ్యక్తిగత కారణాలతో ఎంపిపి పదవికి రాజీనామా చేయడం జరిగింది. దీంతో ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం విడపనకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి అంజుమన్ సప్రిన్ ఆధ్వర్యంలో తిరిగి ఎన్నిక నిర్వహించారు. ఎంపిపి పదవికి ఎంపిటిసిలు కరణం పుష్పావతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిపిగా ప్రమాణస్వీకారం అనంతరం చాంబర్‌లో ఎంపిడిఒ శ్రీనివాసులు సమక్షంలో కరణం పుష్పావతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె తన ఎంపికకు సహకరించిన ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు శాలువాలు, పూలమాలలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగనాథస్వామి ఉత్సవ వేడుకలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని శ్రీరంగపురం గ్రామంలో వెలిసిన శ్రీరంగనాథస్వామి ఉత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఆ గ్రామ పెద్దలు, ప్రజలు తెలిపారు. నాలుగు, 5వ తేదీల్లో శ్రీదేవి, భూదేవి సమేతంగా రంగనాథ కళ్యాణోత్సవం, సుప్రబాతం, ప్రత్యేక అభిషేకాలు, నవగ్రహ ఆరాధన, సాయంత్రం ఆరు గటలకు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణోత్సవంతోపాటు పుర వీధుల గుండా ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తామని దేవాదాయ శాఖ అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ రంఘనాథ స్వామి ఉత్సవాలకు గ్రామాల నుంచి పాల్గొని స్వామి కృపకు పాత్రలు కావాలని కోరారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

- సిడిపిఓ లక్ష్మి ప్రసన్న


మాట్లాడుతున్న సిడిపిఓ లక్ష్మిప్రసన్న

బెలుగుప్ప, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఈశ్వరయ్య శెట్టి, సిడిపిఓ లక్ష్మిప్రసన్న ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సీడిపిఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ.. బెలుగుప్ప మండల పరిధిలో శ్రీరంగపురం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు వివాహం చేస్తున్నారని తెలుసుకుని వెంటనే సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు వారికి సముదాయించి చట్టరీత్యా నేరమని వారిపై బైండోవర్ కేసు నమోదు చేసి తహశీల్దారు ఈశ్వరయ్య శెట్టికి అప్పగించారు. ఇలాంటివి మరల చేస్తే ఫోక్సో చట్టం వర్తిస్తుందని తెలిపారు. ప్రతి సచివాలయంలో మంగళవారం రోజు ఈ బాల్య వివాహాలకు సంబంధించి కమిటీలో చర్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుని భార్య భౌతిక కాయాన్ని సందర్శించిన టిడిపి ఇన్‌చార్జ్


నివాళులు అర్పిస్తున్న టిడిపి ఇన్‌చార్జ్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త : మున్సిపాలిటీ పరిధిలో ముదిగల్లు గ్రామంలో బ్రహ్మాస ముద్రం తేదేపా నాయకులు బోయ శ్యామ సుందర్ భార్య నిర్మల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టాభిరామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జ్


పూజా కార్యక్రమాలు నిర్వహింప జేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలో కోట వీధిలోని శ్రీ భక్త మార్కాండేయ స్వామి దేవస్థానం అర్చకులు, మున్సిపాలిటీ పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు శ్రీ పట్టాభిరామ స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిస్కారానికి మండల సర్వసభ్య సమావేశం

శెట్టూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడమే మండల సర్వసభ్య సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న సమావేశ భవనంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి ఆధ్వర్యంలోఎంపిపి లక్ష్మిదేవి సోమనాథరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులుమండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, ఎంపిటిసిలు హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ఉన్న పలు సమస్యలు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అందులో ముఖ్యంగా రోడ్డు రవాణా శాఖకు సంబంధించి ఐదుకల్లు గ్రామానికి ప్రయాణికులకు అనుకూల సమయంలో కళ్యాణదుర్గం వెళ్లేందుకు ఆర్టిసి బస్సు సౌకర్యంకల్పించాలని తెలిపారు. అందులో భాగంగా ములకలేడు గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం పశువైద్య కేంద్రం శిథిలావస్తలో ఉన్నాయని ఆరోగ్య సమస్యలపై అక్కడికి వెళ్లే రోగులకు కనీసం కూర్చోవడానికి కూడా భయాందోళన చెందుతున్నారని పై నుంచి పెచ్చులూడుతున్నాయని అధికారులపై ఆగ్రామ సర్పంచు లక్ష్మినాగరాజు, ఎంపిటిసి జియల్ నింగప్పలు మండిపడ్డరు. సమావేశంలో ఉన్న సంబంధిత అధికారులకు ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథరెడ్డి అధికారులపై ఆగ్రహించారు. మరల జరిగే సర్వసభ్య సమావేశం సమయానికి ఈ సమస్య పరిష్కారించాలని హెచ్చరించారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చోళుల కాలం నాటి ములకలేడు చెరువులో నిల్వ ఉన్న నీటికి చాలా చోట్ల భారీగా నీరు లీకేజులు అవుతున్నాయి. సంభందిత ఇరిగేషన్ అధికారి దృష్టికి, గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలోనే ఈ సమస్య అధికారుల దృష్టికి తెలియజేసిన ఫలితం శూన్యం అని సర్పంచు లక్ష్మి నాగరాజు, ఎంపిటిసి లింగప్ప అసహనం వ్యక్తం చేశారు. అందులో ప్రధానంగా ములకలేడు నుంచి అనుంపల్లికనుకూరు గ్రామాలకు వెళ్లాలన్న అక్కడి ప్రజలు ఇక్కడికి రావాలన్న చెరువు నీరు లీకేజీలకు ప్రధాన రహదారి భారీగా ధ్వంసం అయిందని కనీసం కాలిబాటలో వెళ్లాలన్న ప్రజలు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇంకా కొన్ని రోజులు పోతే రాకపోకలు నిలిచిపోతాయని నెత్తి నోరు కొట్టుకొన్న సంబంధిత అధికారులు స్పందించలేదని అధికారుల పనితీరుపై దుయ్యబట్టారు. అందుకు ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథరెడ్డి కలగజేసుకుని సంబంధిత అధికారులకు మెమో జారీ చేయాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఫణికుమార్, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వరరెడ్డి, వైస్ ఎంపిపిలు చెవుల కిష్టప్ప, లక్ష్మిదేవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## శ్రీవాసవికన్యకాపరమేశ్వరి రథోత్సవంలో పాల్గొన్న జిఎం శేఖర్


జిఎం శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : పట్టణంలో వెలసిన శ్రీవాసవికన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించిన రథోత్సవం, 25వ వార్షికోత్సవ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ జిఎం శేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో ఎన్నడూలేని విధంగా రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. జిఎం శేఖర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాంగుప్తా, గౌరవాధ్యక్షులు సూర్యప్రకాష్, నందగోపాల్ జయరాంసుధాకర్, మాధవ గుప్తా, జనార్ధన్ గుప్తా, మంజునాథ్, శ్రీనాథ్, సుకుమార్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## బైకు దొంగలు అరెస్ట్

-35 ద్విచక్రవాహనాలు స్వాధీనం


అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : హిందూపురం పరిసర ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను చోరీలకు పాల్పడుతున్న 9 మందిని నిందితులను హిందూపురం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 35 ద్విచక్రవాహనాలు, ఒక సిపియు, మానిటర్, ప్రింటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూపురం ఇన్‌చార్జ్ డిఎస్‌పి యశ్వంత్ మాట్లాడుతూ హిందూపురం పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన అల్లాబకాష్, సయ్యద్ ఆసీఫ్, జబీవుల్లా, షేక్‌జబీవుల్లా, మహమ్మద్‌ఆదిల్‌ఖాన్, సత్తార్‌ఖాన్, నూర్‌మహమ్మద్, అజీజ్‌ఖాన్, షేక్‌ముబారక్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు వ్యసనాలకు బానిసై సంపాదన సరిపోక బైకు చోరీల మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. నిందితులు దొంగలించిన బైకులకు నకిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు సృష్టించి అమ్మేవారన్నారు. నిందితుల్లో ఒకరు బాలనేరస్తుడు కాగా మరో ఇద్దరు పరారీలో వున్నట్లు పోలీసులు తెలిపారు.

## గృహ నిర్మాణశాఖ సిబ్బంది ఇష్టారాజ్యం

-సమయమవుతున్న తెరుచుకోని కార్యాలయం

-కొరవడిన అధికారుల పర్యవేక్షణ


కార్యాలయాన్ని మూసివేసిన దృశ్యం

విడపనకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వున్న గృహ నిర్మాణశాఖ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం పనివేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాగా అయితే గృహ నిర్మాణశాఖ సిబ్బంది మాత్రం 12 గంటల సమయంలో తమ విధులకు హాజరవుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయం అవుతున్నా కూడా కార్యాలయం తలుపులు మూసి వున్నాయి. వచ్చిన కొంత మంది కూడా వేలిముద్ర వేసి ఫీల్డ్ పేరుతో బయటకు వెళుతున్నట్లు సమాచారం గృహ నిర్మాణ శాఖ సిబ్బంది వారికి ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో తమ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కార్యాలయం సిబ్బంది రాక కోసం నిరీక్షించాల్సి వచ్చింది. కొన్నిమార్లు తమ సమస్యను చెప్పకుండానే వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రోజుకు 8 గంటల పనివేళల్లో సిబ్బంది రోజు 3 గంటల విధులకు దుమ్మా కొడుతున్నారు. ఉదయం ఆలస్యంగా రావడం మధ్యాహ్నం గంటల తరబడి విరామం తీసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గృహ నిర్మాణశాఖ సిబ్బందిపై ప్రత్యే నిఘా వుంచి సమయపాలన పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కరువు రైతు చూపు మొక్కజొన్న వైపు

- ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ
- ఎకరాకు 30 నుంచి 40 కింటాళ్ల దిగుబడి


రైతు దామోదరం సాగు చేసిన 609 రకం మొక్కజొన్న


దిగుబడిని వివరిస్తున్న రైతు, సీడ్స్ కంపెనీ ప్రతినిధులు

పెనుకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : కరువు రైతు చూపు మొక్కజొన్న వైపు చూస్తున్నారు. తక్కువ వ్యయం అధిక దిగుబడి అధిక ఆధాయం వస్తుండటంతో రైతులు మొక్కజొన్న సాగు చేయడానికి ఆశ చూపుతున్నారు. రైతుల్లో ఈ మార్పు తేవడానికి పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన దామోదర్ అనే రైతు శ్రీరామ సీడ్స్ 609 రకం మొక్కజొన్నను సాగు చేసి అధిక దిగుబడిని సాధజంచారు. గ్రామంలో దాదాపుగా 90 శాతం మంది రైతులు దామోదరం ఆదర్శకంగా తీసుకుని ఈ రకం మొక్కజొన్న సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దామోదర్ తనకున్న ఒక ఎకరా పొలంలో శ్రీరామ సీడ్స్ 609 రకం మొక్కజొన్నను సాగు చేశారు. సాగు చేయడానికి ఎకరాకి విత్తనాలు కొనుగోలు కూలి ఖర్చులు మొత్తం 40 వేలు అయిందని రైతు వివరించారు. ప్రస్తుతం దిగుబడి ఆశాజనకంగా ఉందని ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

**శ్రీరామ 609 ప్రత్యేకతలు :** శ్రీరామ 609 రకము రైతులకు వరం లాంటిది అని శ్రీరామ సీడ్స్ ఆంధ్రప్రదేశ్ ఏరియా ఇన్‌చార్జ్ గౌస్ మహ్మద్, రాయలసీమ ఇన్‌చార్జ్ భాషాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 609 రకం మొక్కజొన్న దిగుబడిని పరీక్షించారు. 609 రకం రంగు నిండు ఆరంజ్ రంగులో ఉంటుందని, బద్ద గింజ వస్తుందని, బెండు చాలా సన్నగా ఉంటుంద వారు వివరించారు. ఈ కంకిని రైతులు తూకం వేసి చూశారని ఒక్క కంకి 320 గ్రాముల బరువు వచ్చిందని గింజలను తీసి తూకం వేస్తే 275 గ్రాములు బరువు వచ్చిందని తెలిపారు. ఈ లెక్కన రైతుకు ఎకరాకు 35 నుంచి 40 కింటాలు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.

## జాతీయ ఉపకార వేతన పరీక్ష నిర్వాహణపై శిక్షణ

కొత్తచెరువు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త : ఈ నెల 5వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్లలో 12 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న జాతీయ ఉపకార వేతన పరీక్ష నిర్వాహణపై చీఫ్ డిపార్ట్‌మెంట్ ఫ్లైయింగ్ స్క్వాడ్, అధికారులకు ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఇఒ మీనాక్షి మాట్లాడుతూ, ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి 01:00 గంట వరకు నిర్వహించి జాతీయ ఉపకార వేతన పరీక్షలకు 2,775 మంది విద్యార్థులు హాజరు కనున్నట్లు తెలియజేశారు. వీటికి సంబంధించిన హాల్‌టికెట్లను ప్రభుత్వ సంచాలకుల కార్యాలయపు వెబ్‌సైట్ నందు అందుబాలో ఉంచడం జరిగిందన్నారు. ఈ నెల 4వ తేదిన మధ్యాహ్నం 01 గంటలోపు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ పరీక్షలు నాలుగు రెవెన్యూ డివిజన్ కేంద్రాలో కదిరిలో-2, పుట్టపర్తి-2, పెనుకొండ-4, ధర్మవరం-4, మొత్తం 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలని, ఉదయం 08:30 గంటలకు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని 10 గంటల తరువాత ఎటువంటి పక్షంలో పరీక్షా కేంద్రాలకు అనుమతించబడదన్నారు.


చీఫ్ డిపార్ట్‌మెంట్ ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు శిక్షణ ఇస్తున్న దృశ్యం

## మండల సచివాలయం కన్వీనర్‌గా కోట్లో రంగారెడ్డి ఎంపిక


మండల సచివాలయం కన్వీనర్ బాధ్యతలు స్వీకరించిన రంగారెడ్డి

గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గృహ సారథులు సచివాలయం కన్వీనర్లు వచ్చే 2024 ఎన్నికల్లో తిరిగి వైసిపిని అత్యధిక స్థానాల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునే దిశగా ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. మండల సచివాలయం కన్వీనర్‌గా ఎన్నికైన కోట్లో రంగారెడ్డికి మేజర్ పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్, వార్డు సభ్యులు చిట్టా తులసికుమార్, ఇదయతుల్లా, అతావుల్లా, తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, వైస్‌ఎంపిపి నాగభూషణం, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింమైనార్టీ అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-జగనన్న కాలనీలో దేవాలయం, మసీదు, అనాధాశ్రమానికి ఎమ్మెల్యే భూమిపూజ


దేవాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండలంలోని మల్లాపల్లి వద్ద జగనన్న కాలనీలో శివుని దేవాలయంతో పాటు మసీదు, శ్రీరామాలయం, అనాధాశ్రమం నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం మైనార్టీలు ముస్లిం సాంప్రదాయ బద్దంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో దేవాలయం, మసీదుల నిర్మాణానికి భూమి ఇవ్వడంతో పాటు అనుమతులు కోసం కృషి చేసిన మల్లాపల్లి సర్పంచు శివానంద, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డిలు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకరావాలని ప్రతిఒక్కరికి అన్ని విధాల సహకరించేందుకు కృషి చేస్తామని ముస్లిం మైనార్టీలు మల్లాపల్లి పంచాయతీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సర్పంచు సరోజానాగేనాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, వైస్‌ఎంపిపి నాగభూషణం, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్ మసీదు నిర్మాణానికి 50 వేలు, శివాలయం నిర్మాణానికి 50 వేలు ప్రకటించారు. మండలానికి ప్రభుత్వం ద్వారా పశువైద్యశాఖకు నూతనంగా కేటాయించిన డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశువైద్యశాల అంబులెన్స్‌ను ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ అధికారులు శుభదాస్, శ్రీనివాసులు, వార్డు సభ్యులు, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతానికి కన్వీనర్లు కృషి చేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు హేమావతి, శివరం, బసవనపల్లి, ఆలుదపల్లి గ్రామాలకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణా కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయల కన్వీనర్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా రెండవ మారు అధికారంలోకి తీసుకురావటానికి మీ కృషి ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జగన్‌కు ప్రజల మద్దతును ఆశీస్సులు అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం నందు ఎంపిపి కెంకెర ఈరన్న, వైఎస్ జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వెస్ ఎంపిపి కృష్ణమూర్తి, లలితమ్మ రంజీత్‌కుమార్, సచివాలయ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే 95 శాతం పనులను పూర్తి చేయడంతోపాటు తాము ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. దీన్ని ప్రజల్లో తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు ఆయా గ్రామాల్లో ప్రభుత్వం పనితీరు విధానాన్ని, ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో వివరించి మరో మారు జగన్ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. అదే విధంగా అమరాపురం, మద్దనకుంట, హాలుకూరు, తమ్మీడేపల్లి, వలస, ఆగ్రహారం తదితర గ్రామ పంచాయతీ కన్వీనర్లకు, గృహ సారథులకు ఊదుగూరు వద్ద శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు కోఆప్సన్ మెంబర్ రసూల్ బాషా, సర్పంచ్ తిప్పేస్వామి, ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు. ఆయా పంచాయతీల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు వసల సర్పంచ్ ఇతేంద్ర, ఆలుకూరు శివలింగప్ప, బసవనపల్లి సర్పంచ్ నరసింహప్ప, ఆలుదపల్లి సర్పంచ్ గిరిజమ్మ, ఈరన తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వాసవీ క్లబ్ ఉపాధ్యక్షులుగా సుంకు చంద్రశేఖర్ గుప్త ఎంపిక


నియామక ఉత్తర్వులు అందుకుంటున్న సుంకు చంద్రశేఖర్ గుప్త

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త : అంతర్జాతీయ వాసవీ క్లబ్ ఉపాధ్యక్షునిగా పుట్టపర్తి వాసి సుంకు చంద్రశేఖర్ గుప్త నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం హైదరాబాద్‌లో శంషదాబాద్ కన్‌స్ట్రక్షన్ హాలులో జరిగిన సమావేశం నందు వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి నుండి ఈ నియామక పత్రం అందుకున్నట్లు తెలియజేశారు. 15 యేళ్ళుగా తాను వాసవీ క్లబ్‌లో చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించడంజరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులకు తనవంతు సేవలు అందిస్తానని, తన నియామకానికి సహకరించిన మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

